క్లుప్తంగా

గర్భిణులకు వైద్య పరీక్షలు



గర్భిణులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ ధరణి

వేపాడ: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ధరణి బుధవారం 42 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి, వారికి పలు సూచనలు చేశారు. క్రమం తప్ప కుండా తనిఖీలు చేయించుకోవాలని, వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలని, విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. బానాది సత్యసాయి సేవా సమితి సహకారంతో గర్భిణులకు భోజనాలు అందజేశారు.

ఉపాధి పనుల పరిశీలన



వేతనదారుల మస్తర్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ హరిహరరావు

బొండపల్లి: మండలంలోని రయింద్రాం గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ ఎస్.హరిహరరావు బుధవారం పరిశీలించారు. ఎండల తీవ్రత దృష్ట్యా పని ప్రదేశాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగునీరు, మెడికల్‌కిట్లు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. ఆయన వెంట ఏపీఓ బి.కృష్ణవేణి ఉన్నారు.

అగ్ని ప్రమాదంలో రెండు గేదెలకు గాయాలు

వేపాడ: మండలంలోని నల్లబిల్లి రెవెన్యూలో నెక్కెళ్ల పేరినాయుడు కళ్లంలో మంగళవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో పశువుల పాక కాలిపోవడంతో పాటు రెండు గేదెలు గాయాలపాలయ్యాయి. అలాగే 50 క్వింటాళ్ల ధాన్యం అగ్నికి ఆహుతయ్యాయి. ఈ సమాచారం తెలుసుకున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మి, వీఆర్‌ఓ తాతారావు బుధవారం సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సుమారు రెండు లక్షల రూపాయల అస్తినష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు. సంఘటన స్థలంలో పరిశీలించిన అంశాలను తహసీల్దార్‌కు నివేదించనున్నట్లు ఆర్ఐ తెలిపారు.

వచ్చేనెల 27,28 తేదీల్లో ధారగంగమ్మ పండగ

శృంగవరపుకోట: ఎస్.కోట గ్రామ దేవత ధార గంగమ్మ పండగను వచ్చేనెల 27,28 తేదీల్లో నిర్వహిస్తామని ఆలయ అనువంశిక పూజారి మోపాడ గౌరునాయుడు తెలిపారు. పండగలో అన్ని వర్గాలవారు ఐకమత్యంగా పాల్గొనాలని కోరారు. పండగ తేదీలను పట్టణంలోని పాండవుల చావిడి వద్ద ఉగాది రోజున నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో నిర్ణయించినట్టు బుధవారం తెలిపారు.

ఉగాది సంబరాలు



సాయిసుప్రియకు ఉగాది పురస్కారం అందజేసి సన్మానిస్తున్న చైతన్య భారతి సంస్థ సభ్యులు

గజపతినగరం: స్థానిక సాహితీ సాంస్కృతిక సంస్థ చైతన్య భారతి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి స్థానిక పురిటిపెంట-మెంటాడ జంక్షన్ రోడ్డులోని లయన్స్ క్లబ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ఉగాది సంబరాలు నిర్వహించారు. ముందుగా పండితులు ఆర్.వి.ఎస్.సుబ్రహ్మణ్యం పంచాంగ పఠనం చేశారు. అనంతరం కవి సమ్మేళనం, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. విజయనగరానికి చెందిన రంగస్థల, టీవీ, సినీనటి, నర్తకి, అభినయప్రియ కళానిలయం నిర్వాహకురాలు మద్దిల సాయి సుప్రియకు ఉగాది పురస్కా రాన్ని చైతన్య భారతి అధ్యక్షుడు బుద్ధరాజు వెంకట శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి బొంతల కోటి శంకరరావు అందజేశారు. వైద్యులు వి.కృష్ణారావు, కె.జగదీష్, అజయ్ కుమార్, ఎ.ఎల్.నాయుడు, బెల్లాన లక్ష్మీనరేన్, లక్ష్మణరావు, అప్పల నాయుడు, విశ్రాంత ఎంపీడీఓ పి.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన



అవగాహన కల్పిసున్న డాక్టర్ ఆనంద్‌కుమార్

దత్తిరాజేరు: వడ దెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దత్తిరాజేరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఆనంద్ కుమార్ మండలంలోని సరయ్యవలస గ్రామంలో ఉపాధి హామీ వేతనదారులకు బుధవారం అవగాహన కల్పించారు. తేలికైన, లేత రంగు, వదులుగా ఉన్న దుస్తులు ధరించాలని, పని చేసే సమయంలో టోపీ, చెప్పులు ధరించాలని, నీళ్లు ఎక్కువగా తాగాలని సూచించారు. ఉదయం 6గంటలకు పనులకు హాజరై 10 గంటలకు ముగించాలని చెప్పారు. బయటకు వెళ్లేటప్పుడు గొడుగులు ఉపయోగించాలని,తాగునీరు వెంట తీసుకువెళ్లాలని సూచించారు.

పేదలపై చంద్రబాబుకు ఆక్రోశం

- వ్యవస్థలను నాశనం చేయడమే చంద్రబాబు నైజం
- అధికారంలో ఉంటే ప్రజలకు మేలు చేయడం తెలియదు
- చంద్రబాబు ఏం చేశాడని ఓటు వేయాలో ప్రజలే అడగాలి
- ఎన్నికల ప్రచారంలో మంత్రి బొత్స



రావివలసలో మంత్రి బొత్సకు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

చీపురుపల్లి: పేదలంటే చంద్రబాబునాయుడుకు ఆక్రోశమని, పేదలు బాగుంటే ఆయన చూడలేడని, అందుకోసం ఎలాంటి వ్యవస్థనైనా నాశనం చేస్తాడని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. రావివలస, పేరిపి గ్రామాల్లో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏమీ చేయడని,అధికారం కో ల్పోయాక తిరిగి అధికారం కోసం మాయ,మోసపూరిత, దగా మాటలు చెబుతాడని అన్నారు. ఎన్నికలు వచ్చేసరికి టీడీపీ నాయకులు పసుపు చొక్కాలు వేసుకుని ఓట్ల కోసం వస్తారని, టీడీపీకి ఎందుకు ఓటు వేయాలో చెప్పమని వారిని నిలదీయాలని ప్రజలకు సూచించారు. ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం తా ము కృషి చేశామని,టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధికి, సంక్షేమానికి ఏం చేశారో ఆ పార్టీ నాయకులు చెప్పగలరా అని ప్రశ్నించారు. గడిచిన ఐదేళ్లలో విద్యార్థులు,రైతులు,మహిళలు,పేదల కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎంతో చేసిందని, 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మళ్లీ టీడీపీకి అధికారం ఇస్తే జన్మభూమి కమిటీలను పెడతారని, పసుపు చొక్కాలు వేసుకునే వారికి, లంచాలు ఇచ్చే వారికే పథకాలు మంజూరు చేస్తారని అన్నారు. హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన చంద్రబాబుకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. దేశంలో ఎక్క డా లేని విధంగా సీఎం జగన్ ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్ది ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టారని, డిజిటల్ విద్యను తీసుకొచ్చారని చెప్పారు. డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని చెప్పి మహిళలను చంద్రబాబు మోసం చేస్తే, జగన్ సీఎం అయ్యాక నాలుగు విడతల్లో రుణమాఫీ చేశారని చెప్పారు. ప్రజలంతా ఆలోచన చేయాలని, సుస్థిర సంక్షేమం, అభివృద్ధి చేసిన వారికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

మే13న సాయంత్రం 5 గంటల తర్వాత కనిపించరు...

ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు కనిపించని టీడీపీ నాయకులు ఓట్ల కోసం మాత్రం ఇంటింటికీ వస్తారని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ కో-ఆర్డినేటర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. కరోనా వంటి కష్టకాలంలో సైతం టీడీపీ నాయకులు ప్రజల కోసం ఆలోచన చేయలేదన్నారు. మే 13న సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిశాక టీడీపీ నాయకులు కనిపించరని అన్నారు. దేశంలోనే ఎంతో ఆదర్శంగా నిలిచిన వలంటీర్ వ్యవస్థను చంద్రబాబు దూషించారని, ఇప్పుడేమో నెలకు రూ.10 వేలు జీతం ఇస్తానని చెబుతుంటే నవ్వొస్తోందన్నారు. టీడీపీ మాయ మాటలను ఎవరూ నమ్మవద్దని సూచించారు. ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ బొ త్స సందీప్, నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీకృష్ణ, బెల్లాన త్రినాథరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు పనస అప్పారావు, ఎంపీటీసీ కొమ్ము ప ద్మ, కొమ్ము చిరంజీవి, పనస వెంకట్ పాల్గొన్నారు.

మేమంతా జగనన్న వెంటే..



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: తామంతా జగనన్న వెంటే నడుస్తామని, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును మరో మారు ఎమ్మెల్యేగా గెలిపించేం దుకు తమవంతు కృషి చేస్తామని జామి మండలంలోని కలగాడ గ్రామానికి చెందిన ఎస్సీలు తెలిపారు. కలగాడ గ్రామానికి చెందిన దొండ పర్తి అక్కులు,బోని సత్తిబాబు, చెవ్వేటి రాధాకృష్ణ,బండారు శ్రీరాములు, దొండపర్తి అప్పారావు,తదితర 40 కుటుంబాలు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సమక్షంలో కొత్తవలస క్యాంపు ఆఫీస్ వద్ద బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజుల క్రితం స్థానిక తెలుగుదేశం నాయకులు, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి మాయ మాటలు చెప్పి తమకు బలవంతంగా టీడీపీ కండువాలు వేశారని తెలిపారు. మాకు ఎప్పుడూ తెలుగు దేశం ప్రభుత్వంలో కాని, ఆ పార్టీ వల్ల కాని ఆవగింజంత మేలు కూడా జరగలేదన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలు వైఎస్సార్‌సీపీ ప్రభు త్వంలో పరిష్కారమయ్యాయని, పథకాలు అందాయని చెప్పారు. తాము వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతామని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ జామి మండల అధ్యక్షుడు గొర్లె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లంపై పట్టుసాధించాలి



టోఫెల్ పరీక్ష నిర్వహణను పరిశీలిస్తున్న డీఈఓ ప్రేమ్‌కుమార్

గజపతినగరం: ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈఓ) ప్రేమ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. స్థానిక బాలుర హైస్కూల్‌లో బుధవారం టోఫెల్(టెస్ట్ ఆఫ్ ఇంగ్లిష్ యాజ్ ఏ ఫారిన్ లాంగ్వేజ్) పరీక్ష నిర్వహించారు. పరీక్ష నిర్వహణ తీరు ను డీఈఓ పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ విమలమ్మ, ఎంఈఓ-2 సాయి చక్రధర్, హెచ్ఎం బి.వెంకటేశ్వరరావు, పలువురు సీఆర్పీలు ఉన్నారు.

చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని వివరించండి



బి.రాజేరులో నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఎంపీపీ చలంనాయుడు

బొండపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గడప, గడపకూ వివరించాల్సిన బాధ్యత ప్రతీ వైఎస్సార్‌సీపీ నాయకుడు, కార్య కర్తపై ఉందని ఎంపీపీ చల్లా చలంనాయుడు అన్నారు. మండలంలోని బి.రాజేరు, జి.పి.అగ్రహారం గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందించి న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. నియోజక వర్గాన్ని ఎమ్మెల్యే అప్పలనరసయ్య అన్ని విధాలా అభివృద్ధి చేశారని చెప్పారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అప్పలనరసయ్యకు, విజయనగరం ఎంపీగా పోటీచేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌కు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించాలని సూచించారు. జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, జేసీఎస్ నియోజకవర్గ, మండల కన్వీనర్లు ఈదుబిల్లి కృష్ణ,పల్లి రఘు,నాయకులు సిరిపురం నాయుడు బాబు, ఎస్.సత్యనారాయణ పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగన్‌ను ఆశీర్వదించండి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి



నల్లబిల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి, నాయకులు

వేపాడ: పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. మండలంలోని నల్లబిల్లి, వావిలపాడు గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో సీఎం జగన్ అందించిన సంక్షే మం, చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం సీఎం జగన్ అమలు చేశారని చెప్పారు. గ్రామ సచివాలయ వ్యవస్థను నెలకొ ల్పి ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేర్చారని, అవినీతి రహిత పాలన అందించారని పేర్కొన్నారు. 2014లో 600 హామీలు ఇచ్చి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని, వాటిలో ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని గుర్తు చేశారు. హామీలను తుంగలో తొక్కి ఓట్లేసిన ప్రజలను చంద్రబాబు మోసం చేశారని అన్నారు. ఎన్నికల సమయం కావడంతో టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి మాయమాటలు చెబుతూ, బూటకపు హామీలు ఇస్తారని, వారిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ లక్ష్మిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. వావిలపాడు సర్పంచ్ బీల రాజేశ్వరి, నాయకుడు బీల సతీష్, నల్లబిల్లి గ్రామ నాయకులు నాగిరెడ్డి చిరంజీవి,మురళీ, సన్యాసి నాయుడు, డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటరావు, జేసీఎస్ కన్వీనర్ శ్రీను, వైఎస్సార్‌సీపీ మండల ప్రధానకార్యదర్శి గంగునాయుడు, సర్పంచ్‌లు యశోద, రామునాయుడు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడాలి



అవగాహన కల్పిస్తున్న జలజీవన్ మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ రాఘవరావు

చీపురుపల్లి: నీటిని వృథా చేయకూడదని, పొదుపుగా వాడాలని జలజీవన్ మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎం.రాఘవరావు సూచించారు. నీటి వినియోగం, జలవనరుల సంరక్షణపై పట్టణంలోని సత్యరామ, ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు లేకపోతే జీవకోటి మనుగడ కష్టమన్నారు. నీటి పొదుపుపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. ఇంటింట కుళాయిల ద్వారా పంపిణీ చేస్తున్న తాగునీటిని తాగడానికి మాత్రమే వినియోగించాలన్నారు. ఐఈసీ జిల్లా కో-ఆర్డినేటర్ జి.విజయబాబు, మండల రిసోర్స్ పర్సన్ ఎం.లక్ష్మణరావు పాల్గొన్నారు.

● ఫ్యాను గుర్తుకు ఓటేయండి



చీపురుపల్లి మండలం రేగిడిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గుర్ల మండలం సొలిపిసోమరాజుపేటలో ఇంటింట ప్రచారం చేస్తున్న నాయకులు



మెరకముడిదాం మండలం యాడికలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు



కొత్తవలసలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ శ్రీదేవి తదితరులు



కొత్తవలస సచివాలయం-2 పరిధిలో ప్రచారం చేస్తున్న నాయకులు

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పాలన సాగించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని, ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలను అభ్యర్థించారు. చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స సత్యనారాయణ, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌కు మద్దతుగా చీపురుపల్లి మండలంలోని రేగిడిపేట, గుర్ల మండలంలోని జమ్ముపేట, సొలిపిసోమరాజుపేట గ్రామాల్లో, మెరకముడిదాం మండలంలోని యాడిక గ్రామంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ఇంటింట ప్రచారం చేశారు. కొత్తవలస, కంటకాపల్లి,కాటకాపల్లి తదితర గ్రామాల్లో ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి తరపున కొత్తవలస మండల నాయకులు ప్రచారం నిర్వహించారు.

– చీపురుపల్లి/గుర్ల/మెరకముడిదాం/కొత్తవలస

వలంటీర్ల రాజీనామా



కొత్తవలస: ఎంపీడీఓ రమణయ్యకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు



వేపాడ: వావిలపాడులో రాజీనామా పత్రాలను చూపిస్తున్న వలంటీర్లు



లక్కవరపుకోట: ఖాసాపేటలో ఈనాడు పత్రిక ప్రతులను దహనం చేస్తున్న వలంటీర్లు



మెరకముడిదాం: సచివాలయ కార్యదర్శికి రాజీనామా పత్రాలను అందజేస్తున్న యాడిక గ్రామ వలంటీర్లు

లక్కవరపుకోట/కొత్తవలస/దత్తిరాజేరు/వేపాడ/మెరకముడిదాం: పార్టీలకతీతంగా సేవలందిస్తున్న తమపై విపక్షాలు కుట్రపన్ని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి విధుల నుంచి దూరం చేయించారని వలంటీర్లు భగ్గుమంటున్నారు. విపక్షాలు, ఎల్లోమీడియా కుట్రలకు నిరసనగా రాజీనామాలు చేస్తున్నారు. లక్కవరపుకోట మండలంలోని చందులూరు, కొట్యాడ, ఖాసాపేట, కోనమసివానిపాలెం, గేదులవానిపాలెం సచివాలయాల పరిధిలో 54 మంది తమ రాజీనామా పత్రాలను సచివాలయాల కార్యదర్శులకు బుధవారం అందజేశారు. ఖాసాపేట సచివాలయం వద్ద వలంటీర్లు ఈనాడు పత్రిక ప్రతులను తగలబెట్టారు. కొత్తవలస సచివాలయం-3 పరిధిలో పలువురు వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ ఎస్.రమణయ్యకు అందజేశారు. దత్తిరాజేరు మండలంలో కె.కృష్ణాపురం,ఎస్.చింతలవలసకు చెందిన 14 మంది వలంటీర్లు రాజీ నామా పత్రాలు అందజేశారని ఎంపీడీఓ చంద్రకుమారి తెలిపారు. వేపాడ మండలంలోని వావిలపాడు పంచాయతీకి చెందిన12 మంది, మెరకముడిదాం మండలంలోని యాడిక పంచాయతీకి చెందిన ఏడుగురు వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.